# ఫెంగ్ షుయి



## ఇంటిని ఉప్పునీటితో తుడవండి

వంటింటిలో తయారయ్యే దాదాపు అన్ని పదార్థాల్లో ఉప్పు వాడతాం. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి ఉప్పు తప్పనిసరి. అందరికీ తెలిసిన విషయం ఉప్పును వంటల్లో వాడడం వరకే! అయితే దీనిని శుభ్రత కోసం కూడా ఉపయోగిస్తారనే సంగతి చాలా తక్కువమందికి తెలిసి ఉంటుంది. ఉప్పుకు ఫెంగ్ షుయిలో చాలా ప్రాధాన్యత ఉంది.

సాధారణంగా అందరూ ఇంటిని రోజూ కాని, రోజు మార్చి రోజు కాని శుభ్రం చేస్తుంటారు. ఇలా శుభ్రం చేసే సమయంలో ఫినాయిల్ లేదంటే మరొకటో వాడుతుంటారు. వీటిని వాడ కూడదని కాదు. అయితే ఇవి కేవలం ఇంటిని శుభ్రం మాత్రమే చేయగలవు. క్రిమి కీటకాలను మాత్రమే చంపగలవు. మనకు అశుభాలను కలిగించే ఇంట్లోని ప్రతికూల శక్తిని ఇవి తుడిచి పెట్టుకు పోయేలా చేయలేవు. అశుభ శక్తులను తుడిచేసే శక్తి ఉప్పుకు ఉంది. అందువలన ఇల్లు తుడిచే నీటిలో ఐదారు చెంచాల గరుకు ఉప్పు కలపాలి. ఉప్పు కలిపిన నీటితో ఇంటిని తుడవాలి. ఇలా చేయడం వలన ఇంట్లో దాగి ఉన్న ప్రతికూల శక్తుల ప్రభావం తగ్గుతుంది. దీంతో మీకు ఎదురవ్వబోయే అశుభాల సంఖ్య చాలా వరకు తగ్గుతుంది. అశుభాలు తగ్గుతున్నాయంటే అర్థం, శుభాలకు చేరువ అవుతున్నారనే కదా!

*

వారం వారం 'ఫెంగ్ షుయి' మీకోసం

# 'సరసి' కత

వైశంపాయనుడితో అంది భార్య సుబ్బాయమ్మ గారు ''ఎవరికైనా అవసరం వచ్చినప్పుడు మనం ఆదుకుంటేనే, మన కవసరం వచ్చినప్పుడు వాళ్లు ఆదుకుంటారు, అది గుర్తుపెట్టుకోండి'' అని. గుర్తు పెట్టుకోవడంకోసం అనేకసార్లు దానిని మననం చేసుకున్నాడు వైశంపాయనుడు.

మర్నాడు – అతడి స్నేహితుడొకడు అవతలి కాలనీలో హార్టెటాకొచ్చి పోయినట్టు తెలిసింది. చూడ్డానికి వెళ్లబోతూ మరో స్నేహితుడికి ఫోన్‌చేశాడు వైశంపా




## ఒకరికొకరు

యనుడు అతడు కూడా వస్తే ఇద్దరూ కలిసి వెళ్లొచ్చని.

''నేనురాలేన్రా నువ్వెళ్లు'' అన్నాడవతలి వ్యక్తి.

వెంటనే వైశంపాయనుడు ''సరే నీ ఇష్టం. ఎవడన్నాపోతే నువ్వు చూడ్డానికి వెళ్లలేదనుకో– నువ్వు పోయినప్పుడు వాడు చూడ్డానికి రాడు. ఆ విషయం గుర్తు పెట్టుకో!'' అని ఫోన్ పెట్టేశాడు.

సుబ్బాయమ్మ గారు చేత్తో నుదుటి మీద కొట్టుకుంది!

*



## వెంకన్న శరణు కోరిన శ్రియా?

సినిమాలు లేక ఖాళీగా కూర్చున్న శ్రియా ఇటీవల తిరుమలేశుని సరదాగా దర్శించుకుంది. ఆమె తిరుపతి యాత్రపై బోలెడన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అవకాశాలు రాకపోవడం, విడుదలైన సినిమాలు వరుసగా ఫ్లాపుల బాట పట్టడం శ్రియాను బాగా కుంగదీసాయని, వాటి నుంచి కోలుకోవడానికే శ్రియా తిరుపతి వెళ్లి వచ్చిందని అంటున్నారు. అయితే తాను మాత్రం మొక్కు తీర్చుకోవడానికే తిరుపతి వెళ్లానని శ్రియా చెబుతోంది. 'పిస్తా', 'మల్లన్న'మీద బోలెడు ఆశలు పెట్టుకున్న శ్రియా ఆశలు అడియాశలు అయిన సంగతి తెలిసిందే! బాలీవుడ్‌లో కూడా శ్రియా పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందన్న పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తనకి మళ్లీ అవకాశాలు వచ్చేలా చేయమని ఆ తిరుమలేశుని వేడుకునేందుకే ఆమె తిరుపతి వెళ్లి వచ్చిందని అంటున్నారు.